01ATP11F_01ATP11F.qxd 11-12-2024 PM 10:40 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 12 డిశంబర్ 2024 — పేజీలు : 04


# బేడ/బుడగ జంగాల సమస్యలు కేంద్ర ప్రభుత్వం సోషల్ జస్టిస్ సెక్రెటరీ అమిత్‌యాదవ్ దృష్టికి

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

బేడ/బుడగ జంగాల సమస్యలు కేంద్ర ప్రభుత్వం సోషల్ జస్టిస్ సెక్రెటరీ అమిత్‌యాదవ్ దృష్టికి అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ బుధవారం తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ.. 16 సంవత్సరాలుగా ఎటువంటి క్యాస్ట్ సర్టిఫికెట్ పొందకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నటువంటి తాము ఏ క్యాస్ట్‌లో ఉన్నామో తెలియక, విద్య, ఆర్థిక మొదలైన వాటిని లబ్ధిపొందలేక బాధపడుతున్న బేడ/బుడగ సంఘం ఆవేదనను, వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను కేంద్ర ప్రభుత్వం సోషల్ జస్టిస్ సెక్రెటరీ అమిత్‌యాదవ్‌కి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సంఘం నాయకులతో కలసి వివరించారు. వీరి కోసం జెసిశర్మ కమిషన్‌అప్పట్లో నారాచంద్ర బాబు నాయుడు 2017లో ఏర్పాటు చేశారని తెలియజేశారు. 2018లో అన్ని జిల్లాల్లో ఈ కమ్యునిటీని పరిశీలించి కమిషన్ తన నివేదిక సమర్పించిందని, 2019 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపినదని తెలియజేశారు. ఈ కమ్యునిటీ యాక్ట్ 108 ప్రకారం 1976లో ఎస్సీ జాబితాలో చేర్చారని (ఎస్సీ-59) 2008వరకు కొనసాగించారని, 2002లో ఎస్సీ జాబితా నుంచి తొలగించిన తర్వాత 2008 సర్కులర్ 144 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసివేసిందని సంఘం నాయకులు తెలియజేశారు. ఈ సంఘం సమస్యను ఇటీవల కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకోవాలని బేడ/బుడగ సంఘం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నార న్నారు. గతంలోనే ఎంపి శ్రీకృష్ణదేవరాయలు, నంద్యాల ఎంపి కేంద్రమంత్రి వీరేంద్రకుమార్‌కి, కేంద్ర మంత్రి అమిత్‌షాకి ఈ కమ్యునిటీ గురించి తెలియజేస్తారని అనంతపురం పార్లమెంట్ సభ్యులు కూడా మంత్రికి, సోషల్ జస్టిస్ సెక్రెటరీకి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సంఘం వారికి నారా చంద్రబాబునాయుడుకి, నారాలోకేస్‌కి తమ సమస్యను పరిష్కరిస్తామని గతంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుడగ సంఘం హక్కుల పోరాట రాష్ట్ర అధ్యక్షులు ఎలమరిత మధు, రాష్ట్ర బుడగ సంఘం యూత్ అసోషియేషన్ మోతీగౌరీశ్వర్, వెంకటేశ్వర్లు మొదలైన వారు పాల్గొన్నారు.



బేడబుడగ జంగాల సమస్యలను అమిత్‌యాదవ్‌కు వివరిస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

# దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారమే చంద్రబాబు ధ్యేయం...

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి - ఉపాధి హామీ పనులు వ్యవసాయానికి అనుసంధానం చేయండి
- త్వరలో నూతన పెన్షన్లు, రేషన్ కార్డ్స్, పేదలకు పక్కా ఇల్లు మంజూరు

**కొత్త చెరువు డిసెంబర్ 11 ప్రభాతవార్త**

గత ప్రభుత్వంలో చేసిన వైఫల్యాలు వల్ల దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలు సమస్యల పరిష్కారమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు .కొత్తచెరువు మండలం బైరాపురం పంచాయతీలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రతి ఒక్కరు ఈ రెవెన్యూ సదస్సులలో తగదా భూములను పరిష్కరించుకోవాలని కోరారు . ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా ఈ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు . రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకొని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు .మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ,పుట్టపర్తి నియోజకవర్గంలో మన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన అంశంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు. 195 చెరువులకు నీళ్ల ఇవ్వాలని ,బుక్కపట్నం చెరువు రైతుల సమస్యలపైన , వడ్డేర్ల సమస్యలపైన, పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధిపైన ,పరిశ్రమల ఏర్పాటుపైనే అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే పల్లె సింధూర ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభినందించారు. అతి త్వరలో రేషన్ కార్డులు లేని వారికి కొత్త కార్డులు, పింఛన్లు, ఇల్లు, ఇంటి పట్టాలు మంజూరుకు ప్రభుత్వం చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులో 40 రకాల సమస్యలు పరిష్కారం చూపాలని చట్టంలో ఉంది దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నీలకంఠ రెడ్డి, సర్పంచ్ రవి కుమార్ , వ్యవసాయ అధికారి నటరాజ్ , సీఏ ఇందిర టిడిపి కూటమి పార్టీ నాయకులు, టీడీపీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రెవిన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి..

# భూ రికార్డులు మార్చిన వారిపై చర్యలు తీసుకోండి

- రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- చిన్న విషయాలకు కోర్టులకెళ్లి సమస్యలు తెచ్చుకోవద్దని సూచన





రెవిన్యూ సదస్సులో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ,రెవెన్యూ సదస్సులో అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునీత,

అధికారులుదొంగ పాసు పుస్తకాలను ఏరివేయండి

**ఆత్మకూరు డిసెంబర్ 11 ప్రభాతవార్త**

రెవెన్యూ రికార్డుల్లో ఉన్న భూమి కన్నా పట్టాలు ఎలా ఎక్కువ వస్తాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రశ్నించారు. భూ సమస్యల పరిస్కారం కోసం ఆత్మకూరు మండలం గొరిదిండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఆర్డీఓ కేశవనాయుడుతో పాటు ఇతర అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గొరిదిండ్ల, గొరిదిండ్ల తండా, ముట్టాల, పాపంపల్లి, వేపచెర్ల, వేపచెర్ల ఎగువ తండా, వేపచెర్ల దిగువ తండా మొత్తం నాలుగు పంచాయతీల పరిధిలోని ఏడు గ్రామాల వారు వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. మొత్తం 125 పైగా అర్జీలు వచ్చాయి. ఇందులో ఒకరి భూమి మరొకరు ఆక్రమించారని, ఆన్ లైన్ లో ఒకరి పేరు మీద భూమి ఉంటే.. సాగులో ఇంకొకరు ఉండటం, అసలు భూమి లేకుండా దొంగ పాసు బుక్కులతో బ్యాంకులో లోన్ తీసుకున్నారని, పొలాల మధ్య దారులు సరిగా లేవని, కుటుంబ పెద్దలు చనిపోయిన తర్వాత భూమిని తమ పేరు మీదకు మార్చకుండా తిప్పించుకుంటున్నారని ఇలా చాలా ఫిర్యాదులు వచ్చాయి. వీటిని ఓపికగా విన్న ఎమ్మెల్యే సునీత కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపాలని ఆదేశించారు. తల్లిదండ్రులు చనిపోగా, ఉన్న ఐదు మంది బిడ్డలకు వారి వాటాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని గత ఐదు సంవ్సరాలుగా తిరుగుతున్నా నమోదు చేయలేదని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా వెంటనే ఆన్ లైన్‌లో ఎక్కించాలని అక్కడికక్కడే ఆదేశాలిచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ భూ సమస్యలు ప్రతి గ్రామంలో ఉంటాయని కానీ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో భూ అక్రమాలు చాలా ఎక్కువగా జరిగాయన్నారు. అందుకే సమస్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. అసలు రికార్డుల్లో ఉన్న భూముల కంటే భూపట్టాలు ఎక్కువగా ఎలా ఇచ్చారన్నారు. ఇందులో నాయకుల ఒత్తిళ్లు ఉన్నా, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ఎలా చేశారని ప్రశ్నించారు. ఇలాంటి వాటిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ఇచ్చిన ప్రతి అర్జీకి అధికారుల వైపు నుంచి కచ్చితంగా పరిష్కారం లేదా, ఆ సమస్యను ఎందుకు పరిష్కరించలేదన్న సమాధానం ఉంటుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో దారుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ఇందులో ఒక రైతు సహకరించకపోవడం వలన ఇబ్బందులు వస్తున్నాయన్నారు. గతంలో ఉన్న దారులు మూసివేసి సమస్యలు సృష్టించుకుంటున్నారని, ఇలాంటి వాటిని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలన్నారుఅన్నదముల మధ్య పంపకాలు లేదా భూమి ఆక్రమణల విషయంలో కోర్టుల వరకు వెళ్లి సమస్యని జఠిలం చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి వాటిని గ్రామంలో పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరించుకునేలా వీలుంటుందన్నారు. మరోవైపు పేరూరు ప్రాజెక్ట కోసం భూములిచ్చిన రైతులకు తగిన పరిహారం అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారని అలాంటి వాటిని త్వరలోనే పునరుద్ధరిస్తామన్నారు. ఎన్టీఆర్ గృహాల కోసం ప్రభుత్వ భూమి ఉంటే సేకరించారని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భూమి లేని పక్షంలో రైతుల నుంచి సేకరించాలన్నారు.

ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ నాయక్, ఎంపీడీవో లక్ష్మి నరసింహ, ఎంఈఓ నరసింహారెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంటరీ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, ఎంపీటీసీ పారిజాతమ్మ, మాజీ సర్పంచ్ లింగన్న, టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, తదితర మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు

# అరుణచలం మహాదీపం దర్శనంకు సూచనలు పాటించండి -జిల్లా ఎస్‌పి వి.రత్న

**పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 11, ప్రభాతవార్త**

తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణమలై అరుణాచలేశ్వర దేవాలయంలో ఈనెల 13 వ తేదీ " మహా దీపం " మరియు గిరిప్రదక్షిణ (గిరి వలం) కార్యక్రమాలు జరుగుతున్నందున దర్శనంకు వెళ్ళే భక్తులు అక్కడి పోలీసువారు అందించిన పలు సూచనలు పాటించాలని శ్రీసత్యసాయిజిల్లా ఎస్‌పి వి.రత్న తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుండి కాకుండా శ్రీతస్యసాయి జిల్లా నుండి సైతం ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున అక్కడ ఇబ్బందులు ఎదుర్కోకుండా, సహాయం కోసం తిరువణ్ణమలై పోలీసులు కొన్నిసూచనలు చేశారన్నారు. తిరుపతి, చిత్తూరు రహదారుల నుండీ వెళ్ళే ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల కోసం వెల్లూరు రోడ్డులోని తాయి ముగాంబికనగర్, తిరువణ్ణమలై బైపాస్ రోడ్డు సమీపంలోని ఎకెఎస్ నగర్ లలో 2 తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్లు... అదేవిధంగా వెల్లురు రోడ్డులో 13 తాత్కాలిక కారు పార్కింగ్‌లను ఏర్పాటు చేశారన్నారు. నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలలోనే ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు, కార్లు నిలపాలని, ఈ రెండు ప్రాంతాల నుండీ కూడా దేవస్థానానికి భక్తులు వెళ్లేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. పార్కింగు స్థలాలు, రూట్లు కోసం తిరువణ్ణమలై జిల్లా పోలీస్ నంబర్ 9363622330 కు హెలో అని పంపితే రూట్ మ్యాప్ లింక్స్ కూడా పంపిస్తారన్నారు. ముఖ్యంగా రోడ్డుపక్కన ఎలాంటి వాహనాలు పార్కు చేయకూడదని, నిర్ధేశిత పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపుకోవాలని, దేవాలయంకు ఉన్న 4 గోపురాలు వద్ద దీపాలు, కర్పూరాలు వెలిగించడం నిషేధించడం జరిగిందన్నారు. భక్తులు తప్పకుండా క్యూలైన్లు అనుసరించాలని, దేవాలయ కమిటీకు సహకరించాలన్నారు. మొబైల్ ఫోన్లు, బంగారు, తదితర విలువైన వస్తువులు అపరిచితులను నమ్మి అప్పగించరాదని, ఎవరైనా అనుమానాస్పదమని అనిపిస్తే సమీపంలో ఉన్న పోలీసులకు లేదా సహాయార్థ ఏర్పాట్లు చేసిన బూత్‌లలో పోలీసులకు తెలీయజేయవచ్చన్నారు. గిరి ప్రదక్షిణ రహదారి సమీపంలో ఉన్న నీటి కొలనుల్లోకి వెళ్లరాదు. 4 గోపురాలు వద్ద గాని, గిరి ప్రదక్షిణ నడక దారిలో వదలరాదని, నిర్ధేశిత పాదరక్షలు కేంద్రాల వద్ద మాత్రమే జమ చేయాలన్నారు. అధికారులు ఉత్తర్వులు లేనిదే సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్లడం గానీ, గిరి ఎక్కడం చేయరాదని,వంట కోసం సిలిండర్లు వాడటం నిషేధమని, మహా దీపం " మరియు గిరిప్రదక్షిణ కార్యక్రమాలు సందర్భంగా భక్తులకు వైద్య పరంగా, తదితర సహాయం అందించడానికి ప్రత్యేకంగా ఈనెల 12 వ తేదీ ఉదయం 7 గంటల నుండీ 15 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉన్న మే ఐ హెల్ప్ యూ బూత్ ల్లోని పోలీసులను సంప్రదించవచ్చున్నారు.



జిల్లా ఎస్‌పి వి.రత్న

# సీనియర్ పాత్రికేయుడు మల్లికార్జునకు ఘన నివాళి



మల్లికార్జున చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీనియర్ జర్నలిస్టులు

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

సీనియర్ పాత్రికేయుడు వడ్ల మల్లికార్జున మృతిపై అనంతపురంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన సంతాప సభలో పలువురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేస్తూ నివాళి అర్పించారు. సీనియర్ జర్నలిస్టు ఆజాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బి.కె.రంగారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఆర్.భోగేశ్వర్‌రెడ్డి, సతీష్‌బాబు, పట్నం మారుతి ప్రసాద్, భాస్కర్‌రెడ్డి తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు. మల్లికార్జున చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టుగా వడ్ల మల్లికార్జున ధైర ్యంగా ముందుకెళ్లేవాడని, వామపక్ష భావాలతో ప్రజా సమస్యలపై స్పందించేవారన్నారు. మల్లికారుజన అనారోగ్యంతో చాలా ఇబ్బంది పడ్డారని, చివరి రోజుల్లో తనకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలోనే చనిపోవాలని తాత్కాలిక షెడ్డు వేయించుకున్నాడని, నివాసం ఉన్న ఐదు నెలల వ్యవధిలోనే మల్లికార్జున చనిపోయారన్నారు. జర్నలిస్టుల్లో పేదవారు కూడా ఉన్నారని, జర్నలిస్టులు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ప్రభుత్వమే తగిన మొత్తాన్ని ఇవ్వాలని సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ ఇచ్చే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించాలన్నారు. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న మల్లికార్జున కుటుంబాన్ని వివిధ రూపాల్లో ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్, ప్రభుత్వ స్థాయిలోనూ తగిన చర్యలు తీసుకోవాలని వక్తలు కోరారు.



సంతాప సభలో మాట్లాడుతున్న వికె.రంగారెడ్డి

## స్వర్ణాంధ్ర విజన్ 2047పై జాయింట్ కలెక్టర్ సమీక్ష

**శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:**



జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

స్వర్ణాంధ్ర విజయ్ 2047పై పుట్టపర్తి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈనెల 13వ తేదీన స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047ను ఆవిష్కరిస్తున్న సందర్భంగా అందుకు సంబంధించిన సన్నద్ధత కార్యకలాపాలపై వివిధ శాఖల అధికారులతో కులంకశంగా చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయ్ సారధి. డిఆర్‌డిఏపిడి నరసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వైవి సుబ్బారావు, డిపిఓ సమత, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్, సిపిఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ, ఆర్డిఓ కేశవనాయుడు



జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ, ఆర్డిఓ కేశవనాయుడు

**కూడేరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివనారాయణ్‌శర్మ తెలిపారు. కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి భూ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా రీసర్వేతో మరింత ఇబ్బందులు పడుతున్నారు. భూ సమస్యలను సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించిందన్నారు. రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలు భూ సమస్యలపై 87 అర్జీలు వచ్చినట్లు డిప్యూటీ తహశీల్దారు సూర్యప్రతాప్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ చౌదరి, సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, సర్వేయర్ ఆయేషా, విఆర్ఓ లక్ష్మణ్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన రైతులు

## పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

హిందూపురం డిసెంబర్ 11 ప్రభాతవార్త

స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై బుధవారం హిందూపురం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరస్వతి, ఇన్చార్జి ఈ.ఓ.ఆర్.డి కేంచరాయప్పలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు గ్రామాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కిరికెర పంచాయతీ సర్పంచ్ భాగ్యమ్మ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పిఎ హామీతో సమ్మె విరమణ

హిందూపురం డిసెంబర్ 11 ప్రభాతవార్త

వేతనాలు పెంచాలని, రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించాలని మొదలగు డిమాండ్లతో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఔట్ సోర్సింగ్ కార్మికులు రెండ్రోజులుగా చేపట్టిన సమ్మె ను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు హామీతో బుధవారం విరమించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షా శిబిరాన్ని వారు సందర్శించారు. నీటి సరఫరా, వీధిలైట్లు మొదలగు అత్యవసర సేవలను నిలిపివేయడం సరికాదని, మీ డిమాండ్లపై సంబంధిత మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈనెల 18న విజయవాడలో మంత్రి వద్ద చర్చలకు పిలిపించేందుకు ఏర్పాటు చేస్తామని కూడా వారు స్పష్టం చేశారు. వేతనాల పెంపు అన్నది ఫైనాన్షియల్ సబ్జెక్ట్ అయినందున అంత త్వరగా పరిష్కారం కాదని, అయితే చర్చలకు పిలిచి ఆ దిశగా న్యాయం చేసేందుకు ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో కార్మిక యూనియన్ నాయకులు అంగీకరిస్తూ సమ్మె విరమించారు. కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు డిఇ రమేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు శిబిరంలో చైర్మన్, వైస్ చైర్మన్ అంతకుముందు మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి, వైస్ చైర్మన్ జబివుల్లా కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ప్రజలకు అత్యవసర సేవల నిలిపివేత సరికాదని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.

## తిరుమలకు పాదయాత్రగా 250 మంది

హిందూపురం టౌన్ డిసెంబరు 11 ప్రభాతవార్త


తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న భక్తులు

శ్రీ అభయాంజనేయ స్వామి తిరుమల పాదయాత్ర భక్తబృందం ఆధ్వర్యంలో హిందూపురం పట్టణం నుంచి బుధవారం తిరుమల కు పాదయాత్రగా 250 మంది భక్తులు బయలుదేరి వెళ్లారు. మొదట పట్టణంలోని పేట శ్రీ వెంకటరమణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయల్ గోపాల్, నటరాజ్, అంబికా విక్షిత్, భాస్కర్, చంద్ర, జయసింహ, సూర్యనారాయణ, వెంకటరామప్ప భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవాలి

హిందూపురం టౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త


బోధన చేస్తున్న ఆచార్య శివ స్వామి

ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవడం అలవాటుగా చేసుకోవాలని తద్వారా సన్మార్గంలో పయనించి మంచి లక్షణాలు ఏర్పడతాయని ఆచార్య శివ స్వామి అన్నారు బుధవారం గీతా జయంతి సందర్భంగా పట్టణంలోని సత్యనారాయణపేటలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆచార్య శివ స్వామి మాట్లాడుతూ మనలో ఉండే దైవత్వాన్ని ఎలా తెలుసుకోవాలో బోధించే అద్భుతమైన జ్ఞానం భగవద్గీతలో ఉందని అంతేకాకుండా భగవద్గీత మన జీవితంలో ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని జీవితంలో సుఖ సంతోషాలతో ఉండాలంటే, కోపాన్ని అహంకారాన్ని జయించాలంటే భగవద్గీతను తప్పకుండా చదవాలని ధ్యానం అంటే ఏమిటో యోగం అంటే ఏమిటో తెలియజేసేదే భగవద్గీత మీలో నిజమైన భక్తి కలగాలన్న మీపై మీకు నమ్మకం కలగాలన్న భగవద్గీతను చదవాలని సనాతన హిందూ ధర్మం గొప్పతనం తెలియాలంటే భగవద్గీత ఒకటే మార్గమని తెలిపారు కాబట్టి హిందువులందరూ భగవద్గీతను ఇంట్లో పెట్టుకుని చదువుకోవడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రమేష్, శంకరప్ప, రమేష్, రవి, ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, అంజన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తం మరుగుదొడ్ల వాడకదారులకు బహుమతులను అందజేసిన ఎంపీడీవో

బ్రహ్మసముద్రం డిసెంబర్ 11 ప్రభాతవార్త


బహుమతిని అందిస్తున్న ఎంపీడీవో దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో నందకిషోర్ మండలంలోని భైరవనితిప్ప కన్నేపల్లి గ్రామాలలో మరుగుదొడ్ల వాడకంలో ఉత్తమ అవార్డులను అనంతపురం జిల్లా ఆర్డబ్ల్యూఎస్ శాఖ వారు భైరవని తిప్ప కన్నేపల్లి గ్రామాలలోని మరుగుదొడ్ల వాడకంలో ఉత్తమ అవార్డు పొందిన ఇద్దరికీ ఎంపీడీవో నందకిషోర్ బహుమతులు అందజేశారు మండలంలో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను ఉపయోగించి కుటుంబంలో వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

## 15 బహిరంగ సభను జయప్రదం చేయాలి

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 11 ప్రభాత వార్త


పోస్టర్లను విడుదల చేసిన ముస్లిం సోదరులు

పట్టణంలోని జామియా మసీదు లో స్థానిక మౌల్వీలతో సమావేశమై సభకు ఆహ్వానించి భారీగా పోస్టర్లను విడుదల చేశారు. అలాగే భారీ బహిరంగ సభను ముస్లిం సహోదరులు జయప్రదం చేయాలని బుధవారం పిలుపునిచ్చారు. కడపలోని ఆజాద్ నగర్ జైరాజ్ గార్డెన్ లో ఈనెల 15న జమియతె ఉలమా ఏ హింద్ ఆధ్వర్యంలో "రాజ్యాంగ పరిరక్షణ మరియు జాతీయ ఐక్యతా కాన్ఫరెన్స్" జరుగనుంది. ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా జమియతె ఉలమాఏ హింద్ అధ్యక్షులు మోలానా సయ్యద్ అర్షద్ మదనీ హాజరవుతున్నారు. కాన్ఫరెన్స్ ఉద్దేశం రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలియజేయడం మరియు జాతీయ ఐక్యతను పెంపొందించడం. పులివెందల నుండి వచ్చిన ముఫ్తీ కలీంవుల్లా లో స్థానిక మౌల్వీలతో సమావేశంమై సభకు ఆహ్వానించి పోస్టర్లను విడుదల చేశారు. అలాగే భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అక్రమ్, మహమ్మద్ నజీర్, మస్జీద్ ఇమామ్ సాబ్ లు ముఫ్తీ నూర్ మొహమ్మద్, మహమ్మద్ జుబేర్, ఉస్మాన్, మహబూబ్ బాషా, ఉమర్, ముబాష్షిర్, ఖలీల్,మహమ్మద్ రఫీక్, హామది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా 13న వైఎస్ఆర్ సీపీ నాయకుల ర్యాలీ

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 11 (ప్రభాత వార్త)


పోస్టర్లను ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి నాయకులు

రాయదుర్గం వైసిపి సమన్వయ కర్త శ్రీ మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం నందు అనంతపురం జిల్లా రైతాంగం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న అన్నదాతకు అండగా వై.యస్.ఆర్.సీ.పీ ర్యాలీకి సంబంధించి పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమంలో రాయదుర్గం వైఎస్ఆర్సిపి యువనాయకుడు శ్రీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప, మాజీ చైర్మన్ గౌని ఉపేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగనన్న, రైతన్నలు దండగ అనుకున్న వ్యవసాయాన్ని పండగలా మార్చారన్నారు, కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతన్నలను విస్మరిస్తున్న నేపధ్యంలో రైతన్న పక్షాన పోరాటానికి మాజీ సియం వై.యస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, కూటమి ప్రభుత్వం రైతన్నల కు ఇచ్చిన అన్నదాత సుఖీభవ పథకం క్రింద పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20,000 ఇస్తామని మొండిచేయి చూపించారని, వరి,వేరుశనగ, మొక్కజొన్న, ఇతర పంటలకు కనీస మద్దతు ధర కలిపించాలని, తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, డిసెంబర్ 13 వ తేదీన జిల్లా పరిషత్ కార్యాలయం అనంతపురం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు రైతులతో ర్యాలీగా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని, ఈ ర్యాలీకి రైతులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గౌని లావణ్య, శారద, శ్రీలక్ష్మి, పోరాళ్ళు గోవిందరాజులు, కో ఆప్షన్ మెంబెర్ నజీర్, వై.యస్.ఆర్.సీ.పీ నాయకులు పోరాళ్ళు శివ, బషీర్, నిజాంముద్దీన్, బిటిపి గోవింద్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజ్ నాయక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అల్పాహారం

హిందూపురం టౌన్ డిసెంబరు 11 ప్రభాతవార్త


అల్పాహారం స్వీకరిస్తున్న అయ్యప్ప మాల ధారణ భక్తులు

పట్టణంలోని పాండురంగ నగర్ లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మందిర్ ట్రస్ట్ సెక్రెటరీ మేడం వరప్రసాద్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుల సహకారంతో అయ్యప్ప మాల ధారణ భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు గడిచిన 19 సంవత్సరాల నుండి అయ్యప్ప మాలధారణ భక్తులకు అల్పాహారం ఏర్పాటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరప్రసాద్ తెలిపారు ఈ ఆల్పా హారం 41 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ప్రతిరోజు 450 నుండి 500 మంది భక్తులు ఆల్పాహారం స్వీకరిస్తారని తెలిపారు పట్టణ, పరిసర ప్రాంతాల అయ్యప్ప భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గురుస్వామి ప్లేట్ల వెంకటేష్, ఎంబి బాలచంద్ర, కట్టా రమేష్, తిరుమలేష్, రమేష్, విజయ్ కుమార్, శంకర్, రాజు, మంజునాథ్ అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

## వాటర్‌ప్లాంట్‌కు మరమ్మత్తులు చేయించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

శెట్టూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త


వాటర్‌ప్లాంట్‌ను మరమ్మత్తు చేయించిన దృశ్యం

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 580 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే మోడల్ స్కూల్‌లో 6 నెలల నుంచి ఆర్‌ఓ ప్లాంట్ పనిచేయక పోవడంతో విద్యార్థులకు తాగడానికి మంచి నీళ్లు లేక అనేక ఇబ్బంది పడుతుండటంతో ఇదే విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు తెలియజేయగా ఒక్కరోజులో ఆర్‌ఓ ప్లాంట్‌ను మరమ్మత్తులు చేయించి 580 మంది విద్యార్థులకు మంచి నీటి సౌకర్యాన్ని కల్పించారు. పాఠశాల సమస్యను విని ఒక్కరోజులోనే పరిష్కరించిన ఎమ్మెల్యేకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపోటుతో సీనియర్ అసిస్టెంట్ మృతి


శివ ప్రసాద్‌వర్మ (ఫైల్‌ఫోటో)

బెలుగుప్ప, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలకేంద్రంలో తహశీల్దారు కార్యాలయం లో శివ ప్రసాద్ శర్మ సీనియర్ అసిస్టెంట్‌గా మూడు సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రిలో గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు భార్య భాగ్యలక్ష్మి తెలిపారు. మృతి చెందిన పార్థివ దేహాన్ని తహశీల్దారు షర్మిల, కార్యాలయ సిబ్బంది నివాళులు అర్పించారు.

## అన్నదాతకు అండగా నిలుస్తాం.. ఆదుకునే వరకు పోరాటం సాగిస్తాం

- ర్యాలీ పోస్టర్ల ఆవిష్కరణలో వైసీపీ నాయకులు

బెలుగుప్ప, డిసెంబర్ 11 ప్రభాతవార్త


ర్యాలీ పోస్టర్లను విడుదల చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

మండల కేంద్రం లో వైసిపి కార్యాలయంలో వైసీపీ మండల అధ్యక్షులు చిన్న మచ్చన్న శ్రీనివాసులు, వైస్ సర్పంచు పాతన్న ఆధ్వర్యంలో అన్న దాతకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. వైసీపీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ఈ నెల 13న నిర్వహిస్తున్న ర్యాలీ కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్లను బుధవా రం వైసీపీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించిన రైతులకు మద్దతుగా నిర్వహిస్తున్న ర్యాలీని జయప్రదం చేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం 20వేలు చెల్లించాలని, సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని వరి, వేరు శనగ, మొక్కజొన్న ఇతర పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, దళారి వ్యవస్థను తొలగించాలని, తడిసి రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయా లని డిమాండ్ చేశారు. అన్నదాతకు అండగా వైఎస్ఆర్‌సిపి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీ జిల్లాలోని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించి, వైఎస్ఆర్‌సిపి కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభించి కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగిస్తామన్నారు. 13న జరిగే కార్యక్రమానికి మండలంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్, చెక్కె తిప్పేస్వామి, తిప్పేస్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర గ్రామీణ అభివృద్ధి ధ్యేయం.. ఎంపిడిఓ

డి.హీరేహాళ్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ దాస్‌నాయక్

సుస్థిర గ్రామీణ అభివృద్ధి ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుదామని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దాస్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అధ్యక్షతన గ్రామీణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గురించి ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా పలు విషయాలపై ఎంపిడిఓ పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని గ్రామాల్లో సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సమిష్టిగా సిద్ధంచేసి ఎంపిక చేసి ప్రతిపాదించిన అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయాల్సిన అంశాలను ఆయన వివరించారు. సుస్థిర అభివృద్ధి వివరాలు గ్రామ పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు బుధవారం, గురువారం రెండు రోజులు అభివృద్ధి లక్ష్యాల పైన నిర్వహించిన శిక్షణ కార్యక్రమంను ఎంపిడిఓ మొదటి రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఓటిలు, ఏఈ జి.సుధాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ధనుంజయ, ఏపిఎం జయచంద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ, ఆయా శాఖల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

## ఎలుగు బంటి ధాడిలో వ్యక్తి తీవ్ర గాయాలు.

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:


ఎలుగు బంటి దాడిలో గాయపడిన బాగురప్ప

మండల పరిధిలోని ఆర్‌బివంక గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన బాగురప్ప అనే వ్యక్తి బుధవారం తెల్లవారుజామున ఎలుగు బంటి ధాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బాగురప్ప మరో వ్యక్తి మంగళవారం రాత్రి పొలంలోకి కాపలాగా వెళ్లారని, బుధవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో కుక్కలు మొరగడంతో ఆడవి పందులు వచ్చాయని భావించి కేకలు వేస్తూ బాగురప్ప ముందుకు వెళ్లాడని దీంతో వెంటనే ఎలుగు బంటి అదని పై దాడిచేసింది, మరో వ్యక్తి బాగురప్పను చూసి గ్రామస్థులకు సమాచారం అందించగా గ్రామస్థులు వెంటనే రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండటంతో బాగురప్పను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి 108లో తరలించినట్లు తెలిపారు.

## చలో కడప పోస్టర్లు విడుదల

రాయదుర్గం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:


పోస్టర్లను విడుదల చేస్తున్న ముస్లిమ్‌సోదరులు

కడపలోని ఆజాద్ నగర్ జైరాజ్ గార్డెన్‌లో ఈ నెల 15న జమియతె ఉలమా ఏ హింద్ ఆధ్వర్యం లో రాజ్యాంగ పరిరక్షణ మరియు జాతీయ ఐక్యతా కాన్ఫరెన్స్ సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా కడప నుండి వచ్చిన ముఫ్తీ కలీంవుల్లా స్థానిక జామియా మసీదులో బుధవారం మౌల్వీలతో సమావేశమై పోస్టర్లను విడుదల చేస్తూ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్క ముస్లీం సోదరుడు రావాలని కోరారు. ఈ సందర్భంగా కడపలో ఏర్పాటుచేసిన బారీ బహిరంగ సభకు విచ్చేసి రాజ్యాంగ పరిరక్షణ మరియు జాతీయ ఐక్యతా కాన్ఫరెన్స్‌ను జయంప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లీం నాయకులు మహమ్మద్ అక్రమ్, నజీర్, మస్జీద్, ఇమామ్‌సాబ్, నూర్ మహమ్మద్, ఉస్మాన్, మహబూబ్‌బాషా, ఉమర్, ఖలీల్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు ప్రారంభానికి ఎమ్మెల్యే కాలవ రాక

గుమ్మఘట్ట, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కలుగోడు గ్రామంలో నేడు(గురువారం)నూతన సీసీ రోడ్డు ప్రారంభించడానికి మరియు రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు తెదేపా మండల కన్వీనర్ గిరిమల్లప్ప బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, తాజా మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, అనుబంధ కమిటి సభ్యులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 12న నూతన మండల కన్వీనర్ ఎంపిక

కుందుర్పి, డిసెంబర్ 11 ప్రభాతవార్త


కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త తలారిరంగయ్య

నేడు(గురువారం) మండల కన్వీనర్‌ల ఎంపిక కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర ్యంలో నిర్వహించడం జరుగుతుందని మండల కన్వీనర్ తెలిపారు. మండలంలోని జడ్పిటిసి, ఎంపిపి, వైస్ ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, కొత్తగా ఎంపికైన అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ డైరెక్టర్లు, స్కూల్ కమిటీ చైర్మన్‌లు, మాజీ చైర్మన్లు, మాజీ సచివాలయం కన్వీనర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్‌సిపి అభిమానులు, తప్పక ఈ కార్యక్రమానికి విచ్చేసి, నూతన మండల కన్వీనర్ ఎంపికను జయప్రదం చేయవలసిందిగా కుందుర్పి మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి ఒకప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు మనవ విలువలపై అవగాహన కల్పించాలి.

విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జీవి రమణ.

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న జీవి.రమణ

విద్యార్థుల్లో మానవ విలువలపై అవగాహన కల్పించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జీవి.రమణ అన్నారు. బుధవారం శ్రీ గీతా జయంతి సందర్భంగా శ్రీ సరస్వతి విద్యా మందిరంలో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జీవి.రమణ హాజరయ్యారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుమలరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కమిటి సభ్యులు నాగభూషణ, బేకరి జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

జొన్నలగడ్డ పద్మావతి, కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త:


వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు పట్టణంలోని కెసిఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో వైసీపీ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు కనుముక్కల విక్రమ సింహారెడ్డి కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి వివాహ వేడుకల్లో రాయదుర్గం మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి, శింగనమల మాజీ శాసనసభ్యులు జొన్నలగడ్డ పద్మావతి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మూడుముళ్ల బంధంతో ఒక్కటైన మీ జంట అనున్య దాంపత్యానికి ఆదర్శంగా నిలవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సాంబశివరెడ్డి, వైసీపీ టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, రూరల్ బ్యాంకు మాజీ అధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంత నిధులతో ఎంజెపి పాఠశాలకు మరమ్మతులు

- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పిఎలు

లేపాక్షి, డిసెంబర్ 11 ప్రభాతవార్త


పనులను పరిశీలిస్తున్న దృశ్యం


ప్రిన్సిపాల్‌తో సమావేశమైన టిడిపి కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు

మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో డార్మెటరీ, టాయిలెట్ల కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 40 లక్షల రూపాయల సొంత నిధులు వెచ్చించి ఎంజెపి పాఠశాల భవనాలకు మరమ్మతులు చేయించారు. బుధవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, పార్టీ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ జయప్ప పనులను పరిశీలించారు. పాఠశాలలో నాలుగు టాయిలెట్ బాక్స్‌లకు, పైకప్పుతో పాటు వాకిళ్లు, బేషెన్ల కింద భాగాన టైల్స్ వేయించారు. అదేవిధంగా విద్యార్థుల హాస్టల్ భవనానికి లోపల బయట రంగులు వేయించడంతో పాటు మంచాలకు మరమ్మతులు చేయించి రంగులు వేయించారు. కిటికీలకు మెస్ అమర్చడం, వేడినీటి కోసం సోలార్ హీటర్లను ఏర్పాటు చేశారు. సెప్టిక్‌ట్యాంకులకు మరమ్మతులు చేయించడంతో పాటు వాటిని శుభ్రం చేయించారు. ఎమ్మెల్యే సొంత నిధులతో పూర్తయిన పనులను వారు పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ సుందర్రాజు కార్యాలయంలో జరిగిన సమావేశంలో టిడిపి కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల, కళాశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు వుంటే తెలపాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. వెంటనే సుందర్రాజు డార్మెటరీ ముందు భాగాన గుంతలను మట్టితో పూడ్చే విధంగా సహకరించాలన్నారు. అలాగే వర్షం వస్తే డైనింగ్‌హాల్ కారుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్‌కుమార్, రామాంజనమ్మ, సిటీ ఆంజనేయులు, కొండూరు సర్పంచు సిద్ధార్థ్, గంగిరెడ్డి, డిష్ మంజు, నరసింహమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మగానిపల్లిలో గంగమ్మగుడి నిర్మాణానికి భూమిపూజ

- రూ.15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభం

లేపాక్షి, డిసెంబర్ 11 ప్రభాతవార్త


భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

మండలంలోని తిమ్మగానపల్లి ఎస్‌సి కాలనీలో గంగమ్మగుడి ఆలయం పునః నిర్మాణానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, టిడిపి కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, వ్యక్తిగత సహాయకులు బాలాజీ, లేపాక్షి మండల కన్వీనర్ జయప్పలు బుధవారం భూమిపూజ చేశారు. పురాతన చరిత్ర కలిగిన గంగమ్మ ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయాన్ని పునఃనిర్మించాలని గ్రామస్తులు నిర్ణయించారు. ఇందులో భాగంగా భూమిపూజ చేశారు. అదేవిధంగా తిమ్మగానపల్లి ఎస్‌సి, బిసి కాలనీల మధ్యన 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, టిడిపి నాయకురాలు రామాంజనమ్మ, సర్పంచు సిద్ధార్థ్, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, శివన్న, శ్రీరామప్ప, అశ్వర్థ, వెంకటేష్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలి

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:


నిరసన తెలుపుతున్న పాత్రికేయులు

హైదరాబాదులో ఉన్న నటుడు మోహన్‌బాబు టీవీ9 ప్రతినిధి రంజిత్ పై దాడి చేయడం జరిగిందని నటుడు మోహన్‌బాబును వెంటనే అరెస్టు చేయాలని ఏపియూడబ్ల్యూజే నాయకుడు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి పట్టణ సీఐ యువరాజ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేఖరి రంజిత్‌పై దాడి చేసిన మోహన్‌బాబును వెంటనే అరెస్టు చేయాలని, ఆయనపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపియూడబ్ల్యూజే నాయకులు లింగప్రసాద్, మల్లికార్జున, రవి, మహేష్, ఇషాక్, ధనుంజయ, ఏఐటియూసి నాయకులు అచ్యుత్ ప్రసాద్, సుధాకర్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కన్వీనర్

బ్రహ్మసముద్రం డిసెంబర్ 11 ప్రభాతవార్త


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం గ్రామం టెక్నికల్ అసిస్టెంట్ అవినాష్ సోదరుడు కుమార్తె పవిత్ర వెడ్స్ గురుదేవ్ వివాహ రిసెప్షన్ కు టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు హాజరై కళ్యాణదుర్గం పట్టణం శ్రీనివాస్ కళ్యాణమండపం లో నూతన వధూ వరులని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండలం క్లస్టర్ ఇంఛార్జి 1 అంకె ఓబులేసు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

03ATP11_03ATP11.qxd 11-12-2024 PM 11:11 Page 1



# ప్రజల సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం పుట్లూరు మండలంలోని శనగల గూడూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్‌యాక్ట్‌ను రద్దు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. త్వరలోనే భూకబ్జాకు పాల్పడేవారిపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. గత వైసిపి పాలనలో పేదల భూములను దౌర్జన్యంగా ఆక్రమించి రైతులను ఏడిపించిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. వైసిపి భూ దాహానికి ఎంతో మంది పేదలు మరణించారన్నారు. వైసిపి ప్రభుత్వంలో భూఆక్రమాలను వెలికి తీసి ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తోందన్నారు. నిర్భయంగా భూముల విషయంలో ఎదుర్కొంటున్న సమస్య లపై అర్జీలు ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రజలకు తెలియచేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా జవాబుదారీతనంగా పనిచేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం



అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

చేసుకోవాలన్నారు. అనంతరం రెవెన్యూ సదస్సులో రైతుల నుండి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఓ అలివేలమ్మ, మండల సర్వేయర్ శాంతి, ట్రాన్స్‌కో ఏఇ విజయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# స్మశానవాటికలకు స్థలం కేటాయించండి

## రాప్తాడు ఎమ్మెల్యేను కోరిన సిపిఐ నాయకులు

ఆత్మకూరు డిసెంబర్ 11 ప్రభాతవార్త

పాపం పల్లి గ్రామంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఈ విషయం మీద ఎమ్మెల్యే చొరవ చూపాలని సిపిఐ మండల నాయకులు నీళ్లపాల రామకృష్ణ, శివ, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతిపత్రం అందించారు. ముట్టాల గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలకు ఎమ్మెల్యే పరిటాల సునీత విచ్చేసి ప్రజా సమస్యలు తీర్చాలని అధికారులనూ ఆదేశించారు. ప్రజలు ఎవరు ఏ సమస్య తీసుకువచ్చిన దానిని పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. పాపంపల్లి ముట్టాల, వై కొత్తపల్లి గ్రామాలలో స్మశానాలకు స్థలం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ నాయకులతో పాటు ప్రజలు కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత వివరణ ఇస్తూ కోట్లు గడించి జీవించినా చివరికి అందరూ చేరాల్సినటువంటి స్థలం స్మశాన వాటికని, స్మశాన వాటికను దేవాలయం కంటే పవిత్రంగా చూడాలని స్మశాన వాటికలకు స్థలం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల మీద ఉందని గుర్తు చేశారు. ఎక్కడెక్కడ స్మశాన స్థలాలు లేవో అలాంటి వివరాలతో పాటు ఏ రకంగా పరిష్కరిస్తున్నారు అన్న విషయం రేపటిలోగా తనకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు ఎవరైనా ఆక్రమించుకుని ఉంటే సీఐ ,ఎస్ఐ, సహకారం తీసుకొని పరిష్కరించడానికి మా వంతు ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ విషయంపై సీఐ హేమంత్ కుమార్ మాట్లాడు తూ సమస్య ఉన్నచోట పరి ష్కారానికి మేము ముందు ఉం టామని సభాముఖంగా హామీ ఇచ్చారు. దీనిపై తహసి ల్దార్



ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతి పత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

లక్ష్మీ నాయక్ మాట్లాడుతూ అక్కడే వీఆర్వో ను పిలిపించుకొని తక్షణమే పరిష్కారం చూపే ప్రయత్నం చేద్దామని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, ఎంపీటీసీ పారిజా తమ్మ, టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగన్న, వెంకటరా మిరెడ్డి, శశాంక్ బాబు, మాజీ డీలర్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో లక్ష్మీ నరసింహ, ఎంఈఓ నరసింహారెడ్డి ఇతర మండల అధికారులు టిడిపి సీపిఐ టీ నాగరాజు, గోవిందు, వెంకటేశు, భారతి, పార్వతమ్మ, నాగమ్మ, టి వెన్నెల, లలితమ్మ, జ్యోతి, కార్యకర్తలు, గోరిదిండ్ల రెవెన్యూ ప్రజలు పాల్గొన్నారు.

# మీడియాపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

సినీనటుడు మోహన్‌బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేసినందుకు నిరసనగా బుధవారం జర్నలిస్టుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నగరంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఏఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మార్కొండేయులు, ప్రభాకర్ నాయుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, సాక్షి టీవీ స్టాఫర్ శివారెడ్డి, ఐ న్యూస్ స్టాఫర్ రామాంజినేయులు మాట్లాడుతూ....హైదరాబాద్ సమీపంలోని సినీ నటుడు మోహన్ బాబు ఇంటి వద్ద న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన టీవీ9, టీవీ5 ప్రతినిధులపై ఆయన దాడికి పాల్పడినందుకు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విధుల్లో భాగంగా న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన వారిపై విచక్షణ మరచి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సమాజంలో పెద్ద మనిషిగా చెలమణి అవుతూ...సినీ ఇండస్ట్రీలో ప్రముఖ వ్యక్తిగా కొనసాగు తున్న ఆయన మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయనపై వెంటనే హత్యాయత్నంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు లు నమోదు చేసి అరె స్టులు చేయాలని జర్నలి స్టుల ఐక్యవేదిక డిమా ండ్ చేస్తుం దన్నారు. ఆయనపై చర్యలు తీసు కోకపోతే పెద్ద ఎత్తున ఉద్యోమం చేపడతామ మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ యూ డబ్ల్యూజే



జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

జిల్లా కోశాధికారి చౌడప్పతో పాటు మీడియా జర్నలిస్టులు, పలు పత్రికల జర్నలిస్టులు, పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 13న జరిగే రైతు ర్యాలీని విజయవంతం చేద్దాం

## వైకాపా నాయకుడు నీరుగంటీ నారాయణరెడ్డి.

అనంతపురం రూరల్, డిసెంబర్11ప్రభాతవార్త:

వైఎస్సా ర్‌సిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు 13న నిర్వహించే రైతు ర్యాలీని రూరల్ మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దామని జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు, వైసిపి నాయకులు నీరుగంటీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆరు మండలాల కన్వీనర్లు, నాయకులతో కలసి ఆయన అన్నదాతకు అండగా వైఎస్సా ర్‌సిపి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం అధికారంతోకి వచ్చిన తరువాత రైతులకు అనేక అన్యాయం చేయడం జరుగుతుందని, అధికారంలోకి వస్తే రైతులకు ఎండాదికి రూ.20 వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకు నేరవేర్చకపోవడంతో రైతులు గగ్గోలు పెట్టడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఎడాది రైతులకు రూ.12 వేల 500 అందించి రైతులకు అండగా నిలిచేవారన్నారు. కాని కూటమి ప్రభుత్వం మాత్రం రైతులను ఏ మాత్రం అదుకోవడం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా చేస్తున్న కార్యకలాపాలను ఎండగడుతూ రైతులకు అండగా నిలవడం కోసం డిసెంబర్ 11న అన్నదాతకు అండగా వైఎస్సా ర్‌సిపి



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు.

కార్యక్రమం నిర్వహించి ర్యాలీ చేపట్టి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు.

# కమ్యునిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్‌ఎస్ పాల్ రవికుమార్

## - విధులకు డుమ్మా కొట్టిన వైద్యులకు మెమోజారీ

శింగనమల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌ను బుధవారం ఉదయం 10:30 గంటలకు డిసిహెచ్‌ఎస్ పాల్ రవికుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తనిఖీకి వచ్చిన సమయానికి పలువురు వైద్య సిబ్బంది గైర్హాజరైనట్లు గుర్తించారు. ఈ సందర్భంగా గైర్హాజరైన వారికి మెమోలను జారీ చేశారు. అనంతరం ఇటీవల సిహెచ్‌సిలో మహిళా వైద్య సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న సహ ఉద్యోగిపై సోమవారం ఫిర్యాదుల దినోత్సవం సంద ర్భంగా జిల్లా కేంద్రంలోని కలె క్టర్‌కు ఫిర్యాదు చేయడంతో సంబంధిత ఉద్యోగిని డిసిహెచ్‌ఎస్ పాల్ రవికుమార్ విచారణ చేసి నట్లు తెలిసింది.

త్వరలోనే కమ్యునిటీ హెల్త్ సెంటర్‌పై పూర్తి విచారణ జరుపుతానని, ప్రజలకు ఆయన తెలిపినట్లు తెలిసింది.



వైద్యులకు అందించిన మెమో

# ఘనంగా భగవద్గీత జయంతి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భవద్గీత జయంతి ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా చిన్మయ మిషన్‌కి చెందిన స్వామి ఆత్మ విధానంద విచ్చేశారు. భవద్గీత నుంచి వ్యక్తిత్వ వికాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి అనే విషయాన్ని ఉదాహరణ పూర్వకంగా చెప్పారు. మానవుని పరమ లక్ష్యమైన ఆత్మోద్ధరణ ఎలా చేసుకోవాలో భగవద్గీత నేర్పింది.. ఆదిమానవుని కర్తవ్యం అని భగవద్గీత మనకు తెలియజేస్తుంది అని ముఖ్య అతిథి వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ఎన్.సత్యలత అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. తెలుగు విభాగమునకు చెందిన డాక్టర్ బి.రామకృష్ణ భగవద్గీత శ్లోకాల ప్రాధాన్యాన్ని గురించి తెలియజేశారు. సంస్కృతం అధ్యాపకులైన డాక్టర్ కె.కాశీవిశ్వేశ్వర శర్మ భగవద్గీతలోని ముఖ్య శ్లోకాలను విద్యార్తినులచే పలికించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు భగవద్గీతపై నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. శ్రీ కృష్ణ సంబంధమైన నృత్య ప్రదర్శన చేయుట, గీతాలాపన చేయుట మొదలకు సాంస్కృతిక కార్యక్రమములతో సభను రక్తి కట్టించారు. ఐక్యూఎసి కోఆర్డినేటర్ పర్వీన్ భవద్గీతలోని నైతిక విలువల గురించి వివరించారు. డాక్టర్ వై.అంజినారెడ్డి, వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు.

# టిడిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం.

## రాచానపల్లి ఎంపిటిసి కృష్ణారెడ్డి,టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, డిసెంబర్11ప్రభాతవార్త:

రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందనిరాచానపల్లి ఎంపిటిసి కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచాయితీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహయ సహకరాలతో ఎన్‌ఆర్‌జీఎస్



రాచానపల్లిలో సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న అధికారులు.

నిధుల కింద మంజూరైన సిసి రోడ్డు పనులను ఆయన స్థానిక టిడిపి నాయకులు గోపాల్, అక్కులప్ప(బోజప్ప), ఈశ్వర్‌రెడ్డి, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివద్దిని గాలికి వదిలేసిగ్రామాల నుఆ దోగతపాలుచేయడం జరిగిందని కాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పరిటాల సునీత సిఎం చంద్రబాబు నాయుడు తోను, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ తోను, అధికారులతో మాట్లాడి కోట్ల రూపాయాలు నిధులు తీసుకవచ్చి గ్రామాల్లో సిసి రోడ్లు ఏర్పాటు చేయిస్తూ గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్య మవుతుందన్నారు. రాచానపల్లిలో ఎమ్మెల్యే పరిటాల సునీత సహయ సహక రాలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు మంజూరు కావడంతో ఆ నిధులతో సిసి రోడ్డు ఏర్పాటును వేయడం జరిగిందన్నారు.

# అన్నదాతకు అండగా ఉందాం..

## - ఈ నెల 13న జరిగే రైతు ధర్నాను విజయవంతం చేయద్దాం

## - వైఎస్ఆర్‌సిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నారాయణ

శింగనమల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

రైతులను నిలువునా ముంచిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని వైఎస్ఆర్‌సిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు అవుతున్నా రైతాంగానికి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో పంటల సాగుకు పెట్టుపడి సాయం కింద 20వేలు ఇస్తామన్న చంద్రబాబు ఈ ఆరు నెలల కింద ఏ ఒక్క రైతుకు ఇవ్వలేదన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్ మోపన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 13న జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీకి పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సిపి నాయకులు, కా ర్యకర్తలు తరలి రావాలనా న్నరు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ సిపి నాయకులు పత్తి లక్ష్మి నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నవీ న్, నాగ, ఆలీ బాషా, వెం కట ప్ప,



మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

నాగిరెడ్డి, వీరాంజినేయులు, బెస్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా శిక్షణా కార్యక్రమం

కూడేరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలసాధనలో అధికారులు భాగస్వాములు కావాలని అందులో భాగంగానే బుధవారం రోజున వివిధ శాఖల అధికారులకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణను స్తానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కుల్లాయిస్వామి మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, అందరికీ ఆరోగ్యం, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, నీరు, పారిశుద్యం, ఉపాధి వంటి అంశాలను అమలు చేయడం ద్వారా గ్రామీణ సమస్యలను పరిష్కరించి, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అమలుకు అవకాశాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్ష్యాలను నిర్దేశించిందని, వాటిలోని అంశాలపైనే శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇందులో సుపరిపాలన కలిగిన ప్రమాదాలుగా తయారు చేయడం అనే అంశంపై జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు శిక్షణ పొందిన, వారు నేర్చుకున్న అంశాలపై ఆయా శాఖల మండల అధికా రులు కింది స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ఈ నాగదివ్య, వెలుగు ఏపిఎం దేవానంద్ ఫిలిప్స్, ఎంఈఓ గౌస్, ఐసిడి ఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, హౌసింగ్ ఏఈ హను మంతప్ప, సచివాలయ



మాట్లాడుతున్న ఎంపిడిఓ కుల్లాయిస్వామి

సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శిలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సిపి ర్యాలీ విజయవంతం చేయండి



సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

బుక్కరాయసముద్రం డిశంబర్ 11 ప్రభాతవార్త

రైతుల సమస్యలు పరి ష్కరించాలని కోరుతూ ఈ నెల 13న నిర్వహించనున్న అ న్నదాతకు అండగా వై.యస్. ఆర్.సీపీ చేపట్టిన ర్యాలీని విజ యవంతం చేయాలని జడ్పి టీసీ నీలం భాస్కర్ అన్నారు. బుధ వారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాల యం ఆవరణంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ గత ప్రభుత్వంలో జగనన్న రైతన్నలు దండగ అనుకున్న వ్యవసాయాన్ని పండగలామార్చారు. కూటమి ప్రభుత్వంలో రైతన్నలను విస్మరిస్తూ రైతన్నల కు ఇస్తానన్న అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయంగా ఏడాదికి 20,000 కూడ మొండిచేయి చూపించారని, వరి, వేరు శనగ, మొక్కజొన్న, ఇతర పంటలకు కనీస మద్దతు ధర కలిపిం చాలని తడిసిన ధాన్యం కొను గోలు చేయాలని సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతన్న పక్షాన పోరాటానికి మాజి సిఎం వైయస్ జగనన్న పిలుపు మేరకు ఈ నెల 13న అనంతపురంలోని జిల్లాప రిషత్ కార్యలయం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు రైతులతో ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు విన తి పత్రం సమర్పించడం జరుగు తుందన్నారు. ఈ ర్యాలీకా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతిని ధులు, పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సింగిల్ విండొ మాజి అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజి జడ్పిటీసి పెద్దకొ ండ య్య, వైసీపీ రాష్ట్రబీ సీ సెల్ ప్రదానకార్యదర్శి చంద్రమోహన్, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి, సాకే లక్ష్మినా రాయణ ,పూలర ంగా, నిమ్మల భాస్కర్, కాల్వసాయి, వడ్డె రామాంజి, బేల్దారిపెద్దన్న, పూలరవి తదితిరులు పాల్గొన్నారు.

# పోతులయ్యను పరామర్శించిన అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 11 ప్రబాతవార్త

వైసిపి సీనియర్‌నేత, మాజీ కార్పోరేటర్ పోతులయ్యను వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పరామర్శించారు. నగరంలోని నవోదయ కాలనీకి చెందిన మాజీ కార్పోరేటర్ పోతులయ్య గత కొన్ని రోజులుగా



పోతులయ్యను పరామర్శిస్తున్న అనంత

అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి నివాసానికి వెళ్లిన అనంత వెంకటరామిరెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, ఆరోగ్యం కుదుట పడుతుందని భరోసా కల్పించారు. అనంతతో పాటు మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, వైసీపీ నాయకులు మోక్షిత్‌సుబ్బారెడ్డిలు ఉన్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యం

## శిక్షణా తరగతులను ప్రారంభించిన ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

గ్రామాల్లో పేదరిక నిర్మూలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యం అని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు రెండురోజుల పాటు జరుగనున్న శిక్షణా తరగతులను బుదవారం ఎంపిడిఓ తేజోష్ణ ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ప్రస్తుత అవసరాలను తీరుస్తూ భవిష్యత్ తరాల కోసం వనరులను మిగులుస్తూ వివేకవంతమైన వినియోగం ద్వార సాధించే సుస్థిరతే సుస్థిరాభివృద్ధి అన్నారు. పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, మంచి ఆరోగ్యం, క్షేమం, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, పరిశుభ్రమైన నీరు, పారిశుద్ద్యం, వెచ్చించదగిన, శుభ్రమైన శక్తి వనరులు, గౌరవప్రదమైన పని, ఆర్థికాభివృద్ధి, పరిశ్రమ ఆవిష్కరణ, మౌలిక వసతులు, అసమానతల తగ్గింపు, సుస్థిరమైన నగరాలు, సమాజా లు, భాధ్యతాయుత వినియోగం, ఉ త్పత్తి, శీతోష్ణస్థితి చర్య, జలా ంతర జీవం, భూమిపై జీ వం, శాంతి, న్యాయం, దృడ మైన సంస్థలు, లక్ష్యాల కొరకు బాగ స్వామ్యాలు, సహకారం సుస్థిరాభివృద్ధి యొక్క లక్ష్యాలని ఎంపిడిఓ తేజోష్ణ వివరించా రు.



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపిడిఓ తేజోష్ణ.

ఈకార్యక్రమంలో ఈఓ ఆర్ డి కృష్ణకుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ, ఆర్‌బబ్లూ ఎస్ ఏఈ తిరుపాల్‌నాయక్, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన టిడిపి నాయకులు



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

కూడేరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

కూడేరు మండలంలో బుధవారం కరుట్లపల్లి గ్రామంలోని రామాలయంలో జరిగిన కడదరకుంట గ్రామానికి చెందిన దళిత నాయకులు పెద్దన్న కోడలు, కోటంక సుబ్రహ్మణ్యం దేవాలయంలో జరిగిన మరుట్ల ఒకటవ కాలనీకి చెందిన టిడిపి నాయకుడైన లక్ష్మినారాయణకి అల్లుడి వివాహ కార్యక్రమాలకి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి, బిజెపి ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొనకొండ్ల రాజేష్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మురళీ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య, టిడిపి మండల నాయకులు పుట్టా నరేష్, కడదరకుంట టిడిపి నాయకులు, మ ఆజీ సర్పంచు ఓబుళపతి, తిమ్మప్ప, రమేష్, మధు, సురేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అధికారుల దాడులు

పామిడి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

పట్టణ శివారు ప్రాంతం మామిడి తోటలో బుదవారం జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించి దాదాపు 250 బస్తాల పిడిఎస్ బియ్యంను స్వాదీనం చేసుకున్నారు. రాబడిన సమాచారం మేరకు మామిడి తోటలో పోలీసు సిబ్బందితో కలిసి పిడిఎస్ బియ్యం నిల్వలపై దాడులు చేపట్టడం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలియజేశారు. అయితే మామిడి తోటలో నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం బస్తాలు ఎవరివి.. దాడులు చేపట్టిన వారిలో ఎవరెవరు ఉన్నారు.. స్వాదీనం చేసుకున్న పిడిఎస్ బియ్యం బస్తాలను ఎవరికి అప్పగిస్తారో.. తెలియజేయటానికి అక్కడున్న పోలీసు సిబ్బంది నిరాకరించటం గమనార్హం.



విజిలెన్స్ అధికారుల దాడుల్లో లభించిన పిడిఎస్ బియ్యం బస్తాలు ఇవే

# ఆనారోగ్యంతో టిడిపి నాయకుడు బండి యల్లప్ప మృతి

అనంతపురం రూరల్, డిసెంబర్11ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామ పంచాయితీ జంగాలపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బండి యల్లప్ప ఆనారోగ్యంతో గత నాలుగు రోజుల క్రితం ప్రభుత్వం ఆసుపత్రిలో చేరి అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో మృతి చెందాడు.

04ATP11_04ATP11.qxd 11-12-2024 PM 10:41 Page 1



# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం ..

## - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి - పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పిస్తాం..
## - చివరి ఆయకట్టు భూములకు కూడా సాగునీరు అందిస్తాం



ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



తూము గేట్లు ఎత్తి నీటిని వదులుతున్న దృశ్యం

కొత్త చెరువు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

చివరి ఆయకట్టు భూముల వరకు నీరు అందించడమే . కాకుండా రైతు లు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించి రైతు సం క్షేమం కోసం కృషి చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు . కొత్తచెరువు శివాలయం వద్ద బుధవారం ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారితో కలిసి తూము గేట్లను ఎత్తి ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ లో అతి పెద్దదైన బుక్క పట్నం చెరువు కింద సుమారు 3,120 హెక్టార్లు ఆయకట్టు సాగవుతుందని తెలిపారు. చివరి ఆయకట్టు భూములు కూడా మీరు అందించడమే మా లక్ష్యం అన్నారు. అలాంటిది 2014 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుక్క పట్నం చెరువుకు కరువు లో 3 సార్లు నీరు రైతులను ఆదుకున్నారు .వైసిపి పాలనలో చెరువులకు ఒక చుక్క నీరు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. మళ్ళీ 2024 లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి తో పాటు చెరువులకు నీళ్ల ఇచ్చి రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకొని పంటలు పండించు కోవాలని కోరారు. చివరి అయకట్టువరకు నీటిని అదే అందే విధంగా చూడాలని ఇరిగేషన్ అధికా రులకు ఎమ్మెల్యే ఆదేశించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్సూ రెన్స్ లేదా పంట నష్టపరిహారం మంజూరు చేసేలా మీ ప్రభుత్వం రైతు వెన్నంట ఉంటుందని పేర్కొన్నారు. వివాహానికి కార్యక్రమానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించిన పల్లె ..కొత్త చెరువు మరువ అజనేయ స్వామి ఆలయంలో జరిగిన వివాహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి హాజరయ్యారు.పోతు లకుంట కు చెందిన బాగూరు రమేష్ కుమార్తె అనుష్ వెడ్స్ హరీష్ వివాహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ఇరిగేషన్ డి ఈ గంగాధర్ ఏఈ సుధాకర్ రాజు జమునబాయి కురబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు కొత్తచెరువు మండల రైతులు కోటమ్మ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో గ్రామాల్లో కక్షలే కనిపించాయి

## ఇప్పుడు గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోంది - సీసీ రోడ్ల పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



ముట్టాల గ్రామంలో సిమెంట్ రోడ్లలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు డిసెంబర్ 11 ప్రభాతవార్గత ఐదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తన సొంత మండలంలో కూడా అభివద్ధి పనులు చేయలేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఎద్దేవ చేశారు.ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామంలో 35లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఎమ్మెల్యే పరిటాల సునీత పరిశీలించారు. స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్థులతో కలసి రోడ్ల నిర్మాణంలో నాణ్యతను చూశారు. గ్రామస్థులతో మాట్లాడగా గతంలో రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైసీపీ హయాంలో గ్రామాల్లో కక్షలు మాత్రమే కనిపించేవని ఎక్కడ చూసినా పార్టీల పేరుతో రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించడం వంటివి చూశారన్నారు. ఇప్పుడు అదే గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు ఇతరత్రా అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామలకు నిధులు కేటాయించారన్నారు. ఎక్కడెక్కడ ఏఏ అభివృద్ధి పనులు చేయాలన్నది గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులే నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న ప్రకాష్‌రెడ్డి ఏ రోజైనా గ్రామాల్ని అభివృద్ధి చేయాలని చూశారా అని ప్రశ్నించారు. ఈ ప్రభు త్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందా ల్సి న అవసరం లేదని ఎమ్మె ల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీ నర్ శ్రీనివాసులు, హిందూ పురం, గ్రామ ప్రజలు పాల్గొ న్నారు.

# మీడియాపై దాడులను అరికడుతూ పత్రికా స్వేచ్ఛను కాపాడండి

## మీడియా జర్నలిస్టులపై దాడి చేసిన సినీనటులు మోహన్‌బాబును అరెస్టు చేయాలి
## తహశీల్దార్ కార్యాలయం ముందు వర్కింగ్ జర్నలిస్టుల నిరసన



.డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డికి విన్నవిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు.

పామిడి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మీడియా జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలను అరికడుతూ పత్రికా స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సీనియర్ జర్నలిస్టులు గద్దల మల్లికార్జున, రౌతుల నాగరాజు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియా జర్నలిస్టులపై మోహన్‌బాబు దాడి చేయటం హేయమైన చర్య అని దాడిని మేమంతా తీవ్రంగా ఖండిస్తున్నామని బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసిన పామిడి వర్కింగ్ జర్నలిస్టులు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.

ఈసందర్భంగా సీనియర్ జర్నలి స్టులు గద్దల మల్లికార్జున, రౌతుల నాగరాజు మాట్లాడుతూ మీడియా ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడుతుందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా జర్నలిస్టులు విధులు నిర్వహిస్తూ ప్రజాసమస్యలను అధికారయంత్రాంగం ద్వార ప్రభుత్వాలకు తెలియజేయటం జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజాభివృద్ధికి పాటుపడుతున్న జర్నలిస్టులపై దాడులు దౌర్జ న్యాలకు దిగటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. మీడియా రంగం లేకుంటే ఎలాంటి వ్యవస్థ మనుగడ సాధించలేదన్నది జగమెరిగిన సత్యం అన్నారు. ఇటీవల కాలంలో మీడియా జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలు అధికం అయ్యాయని సినీనటులు మోహన్‌బాబు తన కుటుంబ వ్యవహారాన్ని రచ్చ చేసుకుని ఘర్షణ వాతావ రణాన్ని సృష్టించుకోగా అక్కడ జరుగుతున్న తతంగాన్ని చిత్రీకరి ంచేందుకు వెళ్ళిన మీడియా జర్నలిస్టుపై ఆయన దాడి చేయటం ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చ లాంటిదని అభివర్ణించారు. ఇప్ప టికైనా తెలంగాణ ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి మీడి యా జర్నలిస్టులపై దాడి చేసిన సినీనటులు మోహన్‌బాబు ను వెంటనే అరెస్టు చేసి కఠిన ంగా శిక్షిస్తూ మరోసారి ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా పట ిష్టమైన చర్యలు చేపడుతూ మీడియా స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. స్పందించిన డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చా రు. ఈకార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు శ్రీధర్, భీమాచౌదరీ, రాచేపల్లి శ్రీనివాసులు, గోపాల్, సూర్యనారాయణ, రమణారెడ్డి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర మ హా సభల్లో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

## - రాష్ట్ర కార్యదర్శిగా అబ్దుల్ ఆలం రాష్ట్ర అధ్యక్షులుగా జీవన్ కుమార్




రాష్ట్ర కార్యదర్శిగా అబ్దుల్ ఆలం రాష్ట్ర అధ్యక్షులుగా జీవన్ కుమార్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహా సభలు మూడు రోజులపాటు అనంతపురం పట్టణంలోని వికె భవన్‌లో ఘనంగా జరిగాయి. ఎంతో ఉత్తేజ పూరితమైన వాతావ రణంలో విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం నూతన కమిటీ ఎ న్నిక చేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలుగా జీవన్ కూమార్, అబ్దుల్ ఆలంలు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా మౌలి, సహాయ కార్యదర్శిలుగా ప్రతిభా భారతి, కోశాధికారిగా అవిన్‌బాబు, మిగిలిన వారిని కమిటీ సభ్యులుగా రవికుమార్ అరుణ్, రవి, సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శిలు మాట్లాడుతూ.. గతం లో విద్యార్థి ఉద్యమాలలో పిఎస్ఎఫ్ఐ అనేక పోరాటాలు చేయడం జరిగిందని అలాగే భవిష్యత్తులో పిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రాజీలేని పోరాటాలు చేస్తామని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఎన్ఈపికి వ్యతిరేకంగా విద్యా రంగాన్ని కాపాడాలని, మోదీ 10 సంవ త్సరాల పాలనపై విద్యా కాషాయీకరణ, ప్రైవేటీకరణ మోసాలను విద్యార్థులకు తెలియజేసే విధంగా, ప్రతి ఒక్క విద్యార్థికి ఉచితంగా విద్యనం దించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థ లలో క్రీడలను పెంపొంది ంచే విధంగా కృషి చేయాలని, ఎన్డీఏ కూటమి విద్యార్థులకు ఇచ్చిన టువంటి హామీలన్నీ కూడా నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

# ఛలో కడప కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - ముస్లిం మైనార్టీ సంఘాల పిలుపు



గోడ పత్రికలను విడుదల చేస్తున్న ముస్లిం మైనార్టీ సంఘాల నేతలు

అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 15న ఆదివారం కడపలో ఆల్ ఇండియా జమీయత్- ఉల్-మా-ఏ-హింద్ ముస్లిం మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముస్లిం మైనార్టీ ప్రజలు వేలాదిగా తరలి రావాలని పలువురు ముస్లిం సంఘాల సమైక్య ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి ఆహ్వాన పత్రాల ప్రచార వాల్‌పో స్టర్లను బుధవారం ఉదయం 5వ రోడ్డులోని సిద్దిఖియా మసీదు ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడపలోని బైపాస్ ఆజాద నగర్‌లో ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఉపన్యాస కార్యక్రమాలు ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొ న్నారు. రాజ్యాంగ పరిరక్షణ, జాతీయ ఐక్యత దేశ ప్రజల సమానత్వం, దేశాభివృద్ధి, మైనార్టీ హక్కుల సాధన తదితర అంశాలపై బహిరంగ సభలో ముఖ్య అజెండాగా ఉంటున్నాయని తెలిపారు. జాతీయ అధ్యక్షులు హజరత్ మౌలానా సయ్యద్ షా అర్షద్ మదని, ఇతర ముస్లిం మత పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో తొలిసారి పెద్ద ఎత్తున లక్షలాది మంది ముస్లిం మైనార్టీ ప్రజలు హాజరవుతున్న ఈ కార్యక్ర మానికి ఉమ్మడి జిల్లాల నుంచి కూడా ముస్లిం మైనార్టీ ప్రజలు తరలి రావాలని ఆయా సంఘాల నాయ కులు కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా ముస్తాక్ అహ్మద్, మౌలానా అబ్దుల్లా సాహెబ్, హాఫిజ్ హనీఫ్ సాబ్, మౌలానా నౌమాన్ సాబ్ తదితర ముస్లిం మైనార్టీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కులం పేరుతో వేదింపులకు గురిచేసిన టీచర్ శైలజాను సస్పెండ్ చేయాలి

## - ఎమ్మెల్యేను పక్కదారి పట్టిస్తున్న టీచర్‌పై చర్యలు తీసుకోవాలి - జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా యూత్ ప్రెసిడెంట్ రామవత్ చందు నాయక్



మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో కెవిఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న వాచ్‌మెన్, ఆయాలను కులం పేరుతో వేదింపులకు గురి చేస్తున్న టీచర్ మదమంచి శైలజాను వెంటనే సస్పెండ్ చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా యూత్ ప్రెసిడెంట్ రామవత్ చందు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కెవిఎస్ఆర్ పాఠశాలలో మాదిగ కులానికి చెందిన వాచ్‌మెన్ నాగరాజు, ఆయాలు లక్ష్మి దేవి సరోజమ్మల దాదాపు గత పదిఏళ్లకుపైగా పని చేసుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. గత పదివేల వరకు వారిపై ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు. అయితే గత ఆరు నెలలుగా ఆ టీచర్ మా దళిత ఆశయాలను వాచ్‌మెన్ అక్కడ నుంచి తొలగించి, మరొకరిని పెట్టుకోవడానికి వివిధ రకాలుగా వేదింపులకు గురి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఇక్కడ నేను చెప్పింది రాజ్యం, నా మాటే శాసనం న్నట్టు ఎమ్మెల్యేను పక్కదారి పట్టిస్తూ, నోటికి వచ్చినట్లు కులం పేరుతో దూషిస్తు ందన్నారు. ఒక టీచర్ అయ్యి ఉండి విద్యార్థులకు పాఠాలు చెప్పడం మానేసి ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటు అన్నారు. కులం పేరుతో దూషించిన సోషల్ టీచర్ మదమంచి శైలజాపై బాధజ తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే విచారణ చేశారు. కానీ, ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకో లేదని అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజ కవర్గం గిరిజన యువ నాయకులు సభావత్ గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నంపెట్టే రైతన్న ఆత్మగౌరవాన్ని నిలబెడదాం

## - మద్దతు ధర కల్పించి ఆదుకోండి - బిసి రమేష్‌గౌడ్



మాట్లాడుతున్న బిసి రమేష్‌గౌడ్

అనంతపురం సిటీ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

అన్నంపెట్టే రైతన్న ఆత్మగౌరవంతో వ్యవసాయాన్ని చేస్తున్నారని వారిని ఆదుకుని వారి ఆత్మగౌరవాన్ని నిలబెడదామని బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్, జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు బిసి రమేష్‌గౌడ్ సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలల కూటమి పాలనలో రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఏదో ఒక వివాదాన్ని తీసుకొస్తూ డైవర్ట్ పాలిటిక్స్ చేపడుతున్నారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు వైసీపీ ప్రభుత్వంలో నాటి ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అత్యాధునిక సాంకేతికతతోపాటు రైతులకు కావాల్సిన సౌకర్యాలను రైతుల ముంగిటకే తీసుకొచ్చారన్నారు. అయితే కూటమి నేతలు రైతు సమస్యలను పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి అవలంభించడంతోపాటు పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధర అందించకపోవడం వంటి విషయంలో వైఫల్యం చెందిం దన్నారు. టెక్నాలజీ డెవలప్‌మెంట్ ప్రపంచ వ్యాప్తంగా వేగంగా మారుతు న్నప్పటికీ వ్యవసాయ రంగం వాటితో పోటీ పడలేక ఊగిసలా డుతోంద న్నారు. అన్నం పెట్టే రైతన్న వ్య వసాయాన్ని వ్యాపారంగా కాకుం డా కష్టపడి శ్రమించి ఆత్మ గౌరవ ంతో వ్యవసాయం చేస్తు న్నార న్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో వ్యవసాయ ం చేయాలంటే భయపడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పెటుట్బడి సాయం కోసం రైతన్నలు ఎదురు చూస్తున్నా రన్నారు. గిట్టుబాటు ధర కోసం పండించిన పంటలు అమ్ముకోలేక పోతున్నా రన్నారు. రైతు సమస్యల పట్ల కూటమి నేతల వైఖరికి నిరసనగా ఈ నెల 13న వైసీపీ ఆధ్వర్యంలో ర్యాలీ కలెక్టర్‌కు వినతిపత్రం అందించే కార్యక్ర మాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరుగుతోందన్నారు. అనంతపురం నగర ంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. కార్యక్ర మానికి రైతులు, ప్రజా సంఘాలు పార్టీ శ్రేణులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో వైసీపీ నేతలు రఫి, రాఘవ, భాస్క ర్‌గౌడ్, చె ంద్రాయుడు, రామ్మోహన్‌గౌడ్, ఇదాయకుతల్లా, హనుమంతరెడ్డి, నరేంద్ర, రమణ, వెంకటేష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ పీడీగా వనజా అక్కమ్మ బాధ్యతలు



: పీడీగా బాధ్యతలు చేపడుతున్న వనజా అక్కబ్మ



పీడీని శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

అనంతపురం, డిసెంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) ప్రాజెక్టు డైరెక్టరుగా వనజా అక్కమ్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కంబదూరు ప్రాజెక్టు సిడిపివోగా పని చేస్తున్న ఆమె పదోన్నతిపై పీడీగా వచ్చారు. ఐసిడిఎస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిం చిన ఆమెను ఉద్యోగులు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతపురం జిల్లాను పథకాల అమలులో అగ్రస్థానంలో ఉంచేందుకు కృషి చేస్తానని చెప్పా రు. కలెక్టరు ఆదేశాల మేరకు జిల్లాలో ఐసిడిఎస్ పరిధిలో అమలవుతున్న పథకాలను లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయా ప్రాజెక్టు పరిధిలో ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పిల్లలకు, బాలింతలకు పోష కాహారం అందేలా పని చేస్తామని అన్నారు. బాల్య వివాహాలను అరికట్టేం దుకు పకడ్బందీగా పని చేస్తామని చెప్పారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య



ర్యాలీ చేస్తున్న అధికారులు

శింగనమల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దారు బ్రహ్మయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సోదనపల్లిగ్రామంలో నిర్వహజంచిన రెవెన్యూ సదస్సులో మండల ప్రత్యేక అధికారి రఫిక్, తహశీల్దారు బ్రహ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాయని, గ్రామస్థాయిలో బూ సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో మండల సర్వేయర్ చికెన్ వరకుమార్, రీ సర్వే డిప్యూటీ సర్వేయర్ పునిత్‌కుమార్, డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు, ఎండోమెంట్ అధికారి గుర్రప్ప, నరసింహులు, నాగేం ద్ర, వెంక టమ్మ, నవీన్‌కుమార్, టిడిపి నాయకులు రామాంజినేయులు, ఏకిల ఆదినా రాయణ, శంకరయ్య, చిన్న చౌడప్ప, నవీన్‌నాయుడు, తిరుపతయ్య, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ గృహాలు

## - సొంత స్థలం ఉన్నవారు దరఖాస్తు చేసుకోండి - హౌసింగ్ డిఈ రామ్మూర్తి



రికార్డులను పరిశీలిస్తున్న హౌసింగ్ డిఇ రామ్మూర్తి



పిఎంఏవై పథకం నిర్మించిన ఇంటిని పరిశీలిస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్‌యోజన పథకం కింద మండల పరిధిలోని సి.బండమీదపల్లి గ్రామంలో నిర్మిస్తున్న గృహాన్ని హౌసింగ్ డిఈ బుధవారం పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని హౌసింగ్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ద్వారా అర్హులం దరికి ప్రభుత్వ గృహాలు మంజూరు చేస్తున్నట్లు, సొంత స్థలం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని ఇంటి నిర్మా ణానికి రూ.2.50లక్షలు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటి నిర్మాణం కొరకు సంబంధిత గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెం ట్లను కలిసి భార్య, భర్త ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఉపాధి హామీ బుక్ జిరా క్స్, సొంత స్థలం యొక్క ప్రొవిజన్ సర్టిఫికెట్‌తో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగన మల హౌస్ ఎఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# తరిమెలలో 20 కుటుంబాలు సిపిఐలో చేరిక

## - కండువా కప్పి ఆహ్వానించిన సిపిఐ నేత సి.జాఫర్



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్



పార్టీలోకి చేరిన వారితో సిపిఐ నేతలు

శింగనమల, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో బుధవారం సిపిఐ మండల కార్యదర్శి చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారతకమ్యునిస్టు పార్టీ ఆకర్షితులై గ్రామంలో 20 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరారు. వీరం దరినీ సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. నిరంతరం పేదల పక్షాన నిలబడి పేత ల సమస్యలపై ప్రభుత్వాలను నిలదీస్తామని, గత ప్రభుత్వం పేద ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి విస్మరించడంతో ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, ఉమ్మడి ప్రభు త్వంలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో చంద్ర బాబుకు కూడా ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కూడా రైతులను అణగదొక్కాలని చూస్తున్నారని, రైతు లేనిదే ప్రభుత్వాలు నడవవని, నేడు దేశానికి అన్నంపెట్టే రైతన్న పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ముందుకు రావాల న్నారు. పార్టీలో చేరిన వారు చికెన్ బాషా, రమేష్, ఆదినారాయణ, మసూద్ వలి, వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్షావలి, ఆదినారాయణ, షబ్బీర్, బాబా, బాబాఫక ృద్దీన్‌ల కుటుంబాలతోపాటు మరో 10 కుటుంబాలు చేరారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, సిపిఐ నాయకులు రామాంజినేయులు, రాము, నారప్ప, రామసుబ్బారెడ్డి, మసూద్‌వలి, నారాయణస్వామి, ప్రభాకర్, సుంకన్న, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# సమగ్ర శిక్ష ఏపిఓపై చర్యలు తీసుకోవాలి - డిఈఓకు సిఆర్‌పిలు వినతి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్ర శిక్షలో ఏపిఓగా పనిచేస్తున్న నారాయణస్వామిపై చర్యలు తీసుకోవాలని సిఆర్‌పిల యూనియన్ ఆధ్వర్యంలో డిఇఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఆర్‌పిలు మాట్లాడుతూ.. ఏపిఓ నారాయణస్వామి టెక్నికల్ పనులతోనూ, కంప్యూటర్‌తో సంబంధం లేనటువంటి పనులను సిఆర్‌పిలతో చేయిస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల, ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్మీడియెట్ కళాశాల యుడైస్ లాగిన్లలో సిఆర్‌పిలే ప్రొఫైల్, స్టూడెంట్, అప్‌డేషన్, టీచర్ అప్డేషన్, డ్రాప్ బాక్స్ క్యిలరెన్స్ పనులను కంప్యూటర్‌లో సిఆర్‌పిలే చేయాలని వేదింపులకు గురి చేస్తున్నాంన్నారు. సిఆర్‌పిలందరూ కూడా నాన్ టెక్నికల్ పనుల మీద నియమించబడిన వారని, సిఆర్‌పిలు అంతా బిఈడి, టెట్ అర్హత కలిగిన వారని, కావున స్కూల్‌లో మానిటరింగ్ కోసం, విద్యా వ్యవస్థ అభివృద్ధి కొరకు ఉపయోగించుకోవాలని, కంప్యూటర్ పనులు చేయుటకు మండల విద్యాశాఖ అధికారి వద్ద ఎంఐఎస్, కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారన్నారు. కంప్యూటర్ పనులను వారితో చేపించాలని సిఆర్ఎంటిలు డిఈఓకి విజ్ఞప్తి చేయడం జరిగింది. కానీ ఏపిఓ సిఆర్‌పిలు మాత్రమే కంప్యూటర్ పనులు చేయాలని, ప్రైవేట్ కళాశాలలు, స్కూళ్ల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్ లాగిన్‌లో సిఆర్‌పిలు చేయాలని వేదిస్తున్నారన్నారు. డిఈఓ సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా మీ సమస్యను పరిష్కరించి, మీకు ఎటువంటి టెక్నికల్ పనులు కాకుండా, సిఆర్‌పి పనులు మాత్రమే చేసే విధంగా చర్యలు తసీఉకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఎస్‌వి డిగ్రీ అండ్ పిజి కళాశాలలో గీతా జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌వి డిగ్రీ అండ్ పిజి కళాశల సంస్కృతం శాఖ గీతాజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించింది. కళాశాల వైస్ చైర్మన్ సి.చంద్రధర్‌రెడ్డి పాల్గొని కృష్ణ పరమాత్ముని చిత్రపటానికి పూలమాలలను సమర్పించి దీప ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గీతా జయంతి పుట్టుక దాని పరమార్థంను వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్కృత శాఖాధిపతి, డాక్టర్ అ ంకె ఆదెప్ప భగవద్గీత ప్రపంచానికి గొప్ప ప్రేరణ, ఇది సనాతన ధర్మ వైభవాన్ని తెలియజేయడమే కాదు, ఆధునిక భౌతిక శాస్త్రానికి పునాదులు వేయడంలో కూడా భవద్గీత ఎంతగానో తోడ్పడిందని, గీతలోని ఉపదేశాలు జీవితంలో ఆచరిస్తే సమాజం, ఉన్నత స్థితికి చేరుకుంటుందని గీత చదివితే రాత మారుతుందన్నారు. అలాగే హిందీ శాఖ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ ఈ.మురళీధర్, ఏఓ.శ్రీనాథ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.